మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :31 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 27-06-2024 పేజీలు :4 వెల : 2రూ




## రైతులకు బిగ్ అలర్ట్

### ఇకపై అలాంటి వారికే రైతు భరోసా పథకం...!

నమస్తే హైదరాబాద్ : ఏ పథకమైనా అర్హులకు మాత్రమే అందాలనే ఉద్దేశ్యంతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా ప్లాన్‌తో ముందుకెళ్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు బంధు పథకం నిధులు పక్కదారి పట్టాయి అంటున్న కాంగ్రెస్ నేతలు.. రైతు భరోసా పథకాన్ని మాత్రం. అలా నీరు గార్చే ప్రసక్తే లేదంటున్నారు. అనర్హులను ఏరివేసి.. నిజమైన రైతులకే దాన్ని అమలుచేస్తామంటోంది. పూర్త పారదర్శకంగా ఈ స్కీమ్ అమలుచేస్తామని ప్రభుత్వం వెల్లడిచింది. ఈ స్కీమ్‌కి సంబంధించి ప్రభుత్వం.. గ్రామాల వారీగా సాగు భూమి ఎంత? రియల్ ఎస్టేట్ భూములు ఎన్ని ఉన్నాయి? కొండలు, గుట్టలు ఎన్ని ఉన్నాయి? సాగులో లేని దేవాదాయ, వక్ఫ్ భూములు ఎన్ని ఉన్నాయి? ఈ వివరాలు సేకరించేందుకు వ్యవసాయశాఖ పూర్తిస్థాయిలో సర్వే చేస్తుంది.గతంలో పాస్ బుక్లో ఉన్న భూమికి రైతు భరోసా ఇచ్చేవారు. పంటలు వేసినా.. వేయకపోయినా.. డబ్బులు అకౌంట్లలో వేసేవారు. కానీ.. ఇప్పుడు అధికారులు ఫీల్డ్ విజిట్ చేస్తున్నారు. రైతుకు ఉన్న భూమి ఎంత? ఎన్ని ఎకరాల్లో పండిస్తున్నారో సర్వే చేస్తారు. లెక్కల ఆధారంగా రైతుభరోసాపై అంచనాకు వస్తారు. ఎన్ని ఎకరాల్లో పంటలు పండిస్తే.. అంతవరకే రైతు భరోసా చెల్లిస్తారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో.. ప్రతి రైతుకూ ఎకరాకీ ఏడాదికి 10 వేల చొప్పున పెట్టుబడి సాయం ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ 5 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. రైతులకు, కౌలురైతులకు కూడా సంవత్సరానికి ఎకరాకి 15 వేల చొప్పున ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపింది.ఇక కొత్త మార్గదర్శకాల అంచనాల ప్రకారం.. ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ చెల్లింపుదారులు, ప్రజాప్రతినిధులు, బడా వ్యాపార వేత్తలకు ఈ పథకం వర్తించదు. అలాగే బీడుభూములు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఈ నిధులు ఇవ్వరని పేర్కొంటున్నారు.. రైతు భరోసాని 5 ఎకరాల లోపు రైతులకు మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఐదు ఎకరాలకంటే ఎక్కువ ఉన్న రైతులకు కూడా రైతు భరోసా ఇవ్వాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

అయితే.. రైతు భరోసా పథకం అమలుపై ప్రభుత్వం ఇంకా స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేయాల్సి ఉంది.. ఫీడ్ బ్యాక్ అనంతరం రైతు భరోసా అమలుపై ప్రకటన విడుదలవుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

## ఆ ప్రాజెక్టు తెలంగాణకు ఓ వరంగా మారుతుంది'..



నమస్తే హైదరాబాద్ : రాష్ట్రంలోని జాతీయ రహదారుల సహా అనేక అంశాలపై కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి గడ్కరీతో చర్చించినట్లు తెలిపారు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. రీజనల్ రింగ్ రోడ్, హైదరాబాద్- విజయవాడ రహదారిని ఆరు లేన్లుగా మార్చే అంశంపై గడ్కరీతో చర్చించామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కలిసి పలు అంశాలను గడ్కరీ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. రాష్ట్రానికి అన్ని రకాలుగా సహకారం అందించాలని గడ్కరీని కోరామని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ప్రాజెక్టు తెలంగాణకు ఒక వరంగా మారుతుందని చెప్పారు. కేంద్రం స్పందించిన తీరుపై తాను సంతోషిస్తున్నట్లు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విజయవాడ-నాగ్ పూర్ హైవేతో పాటు ఇతర రింగ్ రోడ్డుల విస్తరణ అంశాన్ని కూడా ప్రస్తావించినట్లు తెలిపారు. వీటితో పాటు సర్వీస్ రోడ్లు, గ్రామాలకు సంబంధించిన క్రాసింగ్ రోడ్లపై కూడా సానుకూలంగా స్పందించినట్లు స్పష్టం చేశారు. హైదరాబాద్ %-% కల్వకుర్తి కొత్త రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనను కేంద్ర రోడ్లు, రవాణా శాఖమంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. వీటన్నింటితో పాటు రాష్ట్రానికి రావల్సిన నిధులు, కేంద్ర విద్యాసంస్థలకు సంబంధించిన వాటిని కూడా అడిగినట్లు తెలిపారు. కేంద్రం ముందు ఉంచిన ప్రతిపాదనలకు సంబంధించి అన్ని సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేస్తామని తెలిపారు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.

## అప్రమత్తంగా ఉండండి..

## ఎమ్మెల్యేలకు కేసీఆర్ సూచన..




నమస్తే హైదరాబాద్ : బీఆర్ఎస్ టార్గెట్‌గా కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ కంటిన్యూ అవుతుండటం, పార్టీ ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాసరెడ్డి, సంజయ్ కాంగ్రెస్‌లో చేరడంతో బీఆర్ఎస్ నాయకత్వం అలర్ట్ అయ్యింది. వలసలను ఆపేందుకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఈ తరుణంలోనే కేసీఆర్ పలువురు ఎమ్మెల్యేలతో ఫాంహౌస్ లో బుధవారం సమావేశమయ్యారు. మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, సుధీర్ రెడ్డి, లక్ష్మారెడ్డి తో ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ చర్చలు జరిపారు. పార్టీ మారుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని కేసీఆర్ వారికి సూచించారు. ఎవరూ తొందర పడొద్దని. భవిష్యత్ బీఆర్ఎస్ పార్టీదేనని దిశానిర్దేశం చేశారు.ఇదిలాఉంటే.. కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని.. మెయిల్, పోస్ట్ ద్వారా బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది.. పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు ఫిర్యాదు చేశామని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ కండువా కప్పుకున్న పోచారం, సంజయ్, కడియం శ్రీహరితో పాటు, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావుపై మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశామన్నారు.స్పీకర్ అపాయింట్‌మెంట్ అడిగితే స్పందించకపోవడంతో మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశామని జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ మారడమంటే ఓట్లేసి గెలిపించిన ప్రజలను మోసం చేయడమేనని జగదీష్‌రెడ్డి ఫైర్ అయ్యారు. ఎట్టి పరిస్థితుల్లో ఫిరాయింపులను ప్రోత్సహించమని ఎన్నికలకు ముందు చెప్పిన కాంగ్రెస్.. ఇప్పుడు తమ పార్టీ ఎమ్మెల్యేలను ఎలా చేర్చుకుంటున్నారంటూ నిలదీశారు. పార్టీ మారిన నేతలపై అనర్హత వేటు పడే వరకు పోరాటం చేస్తామంటూ స్పష్టంచేశారు.

## హైదరాబాద్‌లో దారుణం.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు మరో యువకుడు బలి!




నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, జూన్ 26: కష్టపడకుండా సులువుగా డబ్బులు సంపాదించాలనే దురాశతో ఎంతో మంది యువత అడ్డదారులు తొక్కుతున్నారు. ఈ క్రమంలో పీకల్లోతు చిక్కుల్లో చిక్కుకుని చివరికి ప్రాణాలను తీసుకుంటున్నారు. ఆన్‌లైన్ వేదికగా వేదికగా ఎందరో యువత ఆన్‌లైన్ బెట్టింగ్ కాస్తూ, అప్పుల ఊబిలో చిక్కుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. తాజాగా ఓ యువకుడు లోన్ యాప్‌లో అప్పులు తీసుకుని ఆన్‌లైన్ బెట్టింగ్ కాసి నిండా మునిగాడు. చివరకు అప్పుల బాధ భరించలేక సూసైడ్ చేసుకున్నాడు. ఈ దారుణ ఘటన హైదారబాద్ నగరంలోని ఉప్పల్ పరిధి ఈస్ట్ కల్యాణపురిలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. హైదరాబాద్‌లోని ఉప్పల్ పరిధి ఈస్ట్ కల్యాణపురికి చెందిన అర్జున్ రావు అనే వ్యక్తి ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బాగా అలవాటు పడ్డాడు. ఈక్రమంలో తన వద్ద ఉన్నదంతా పెట్టి తీవ్రంగా నష్టపోయాడు. తెలిసిన వారి వద్ద కూడా భారీగా అప్పులు చేశాడు. చేసిన అప్పులు తీరకపోగా.. పీకల్లోతు మునిగిపోయాడు. అప్పుల బాధ భరించలేక అర్జున్ రావు తన ఇంట్లోనే బలవన్మరణానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఆర్థికంగా నష్టపోయిన సదరు వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.


2లో

## మోడీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోనుందా..?



నమస్తే హైదరాబాద్ : ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకోసం ప్రభుత్వం ఇప్పటికే ప్రజలకు మేలు చేసే కొన్ని సేవలను తీసుకొచ్చింది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) వంటి చిన్న మొత్తాల పొదుపు పథకాల వడ్డీ రేట్లపై కీలక నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.ఇదిలా ఉండగా, ఈ పథకాల వడ్డీ రేట్లను ప్రభుత్వం మార్చే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. చిన్న పొదుపు పథకాలకు కేంద్ర ప్రభుత్వం ప్రతి త్రైమాసికానికి వడ్డీ రేటును నిర్ణయిస్తుంది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ప్రభుత్వం పథకాలపై వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచింది. అదే సమయంలో జూలై నుండి సెప్టెంబర్ త్రైమాసికానికి వడ్డీ రేట్లపై జూన్ 30 నాటికి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## కేజ్రీవాల్‌కు మరోసారి షాక్..



2లో

# హైదరాబాద్‌లో దారుణం.. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు మరో యవకుడు బలి!

సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచన ఉన్న వారికి ఆన్లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగు సైబర్ నేరగాళ్లు ఎర వేసి మాయ చేస్తున్నారు. తొలుత కొంత లాభం ఆశ చూపి ఆ తర్వాత వారి ట్రాప్‌లోకి లాగి అందినకాడికి దోచేస్తున్నారు. ధనిక, పేద, మధ్య తరగతి, ఉద్యోగులు, యువత అనే తేడా ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ బెట్టింగ్ ఉచ్చులో చిక్కుకుని విలవిల లాడుతున్నారు. నిత్యం ఒక్కటో ఒకచోట ఎవరో ఒకరు వీరి చేతిలో మోసపోతూనే ఉన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ఎన్నిసార్లు అవగాహన కార్రక్యమాలు నిర్వహించినా పరిస్థితిలో మార్పురావడం లేదు. తాజాగా ఉప్పల్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్‌కు మరో వ్యక్తి ప్రాణాలు తీసుకోవడంతో ఈ వ్యవహారం మళ్లీ చర్చణీయాంశంగా మారింది.

# కేజ్రీవాల్‌కు మరోసారి షాక్..

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్‌కు కష్టాలు రెట్టింపయ్యాయి. కేజ్రీవాల్‌ను మూడు రోజుల సీబీఐ కస్టడీకి అప్పగించింది రౌస్ అవెన్యూ కోర్టు. ఐదు రోజుల పాటు విచారించేందుకు కేజ్రీవాల్‌ను ఐదు రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని సీబీఐ కోర్టును కోరింది. అయితే మూడు రోజుల పాటే కస్టడీకి అనుమతిస్తూ ధర్మాసనం ఆదేశాలిచ్చింది.. తిరిగి ఈనెల 29వ తేదీన కేజ్రీవాల్‌ను తిరిగి కోర్టులో సీబీఐ ప్రవేశపెట్టనుంది. ఉదయం కేజ్రీవాల్‌ను తిహార్ జైలు నుంచి సీబీఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కోర్టులో ప్రవేశపెట్టారు. అయితే తనపై సీబీఐ అధికారులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కోర్టుకు తెలిపారు కేజ్రీవాల్. లిక్కర్ స్కామ్ సూత్రధారిగా మనీష్ సిసోడియా పేరును తాను విచారణ తెలిపినట్టు ప్రచారం చేశారని, కాని ఇది నిజం కాదన్నారు. తనతో పాటు సిసోడియా, ఆమ్ ఆద్మీ పార్టీ ఈ కేసులో నిర్ధోషులమని స్పష్టం చేశారు. లిక్కర్ స్కాం కుట్ర గురించి ఇంకా చాలా విషయాలు తెలుసుకోవాల్సి ఉందని అందుకే కేజ్రీవాల్‌ను కస్టడీకి ఇవ్వాలని సీబీఐ కోరింది. గోవా అసెంబ్లీ ఎన్నికల్లో 43 కోట్ల హవాలా మనీని ఆప్ ఉపయోగించిందని, లిక్కర్ స్కాంలో వసూలు చేసిన డబ్బు తోనే అక్కడ ఖర్చు చేశారని సీబీఐ ఆరోపించింది. విజయ్ నాయర్ , ఆతిషి , సౌరభ్ భరద్వాజ్ లాంటి నేతలు లిక్కర్ స్కాం అంతా మనీష్ సిసోడియాకే తెలుసని అంటున్నారని, దీనిపై వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొంది. లిక్కర్ స్కాంకు సంబంధించి ఈడీ కేసులో ట్రయల్ కోర్టు కేజ్రీవాల్‌కు ఇచ్చిన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో పిటిషన్‌ను వేసిన కేజ్రీవాల్ సీబీఐ కేసుతో తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. సుప్రీంకోర్టు నుంచి పిటిషన్ వెనక్కి తీసుకున్నారు. మరోసారి సమగ్ర సమాచారంతో సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తామని తెలిపారు కేజ్రీవాల్ తరపు న్యాయవాది..

# దక్షిణ మధ్య రైల్వే ఎస్, సి, ఎస్, టి, అధికారుల సమావేశానికి హాజరైన ఏ ఆర్ రాజశేఖర్




నమస్తే హైదరాబాద్ (హనుమకొండ ప్రతినిధి): హన్మకొండ జిల్లా: దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కె.నరసింహారావు మరియు డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్య అధికారుల సమావేశం ఏర్పాటు చేశారు ముఖ్యఅతిథిగా సికింద్రాబాద్ డివిజన్ కార్యదర్శి ఏ ఆర్ రాజశేఖర్ హాజరైనారు కాజీపేట జంక్షన్‌లోని ఆరు శాఖల కార్యాలయాలను సందర్శించి ఉద్యోగుల సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారాలు చూపుతామని హామీ ఇచ్చారు. అందరు ఎస్,సి,ఎస్, టి మరియు రైల్వే ఉద్యోగులు సభ్యత్వం తీసుకోవాలన్నారు మరియు 100 మందికి పైగా కొత్త రైల్వే ఉద్యోగులకు కొత్త సభ్యత్వం ఇచ్చారు తర్వాత ఇ.ఎల్.ఎస్. యొక్క సాధారణ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైల్వే బోర్డు ఆదేశాల మేరకు బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఆర్ .రాజశేఖర్ , బి.వీరన్న, డివిజన్ ఉపాధ్యక్షులు కె.ఎన్ .రావు, అదనపు కార్యదర్శి శ్రీనివాస్ , ఆర్ . కుమారస్వామి, కిషన్, శ్రీనుబాబు, నరేష్, జకయ్య, హరిబాబు, శివకుమార్, పంగ రవి, ఏలియా, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ ని కలిసిన బి ఆర్ ఎస్ వి లీడర్ యశ్వంత్



నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి) :కూకట్ పల్లి బిఆర్ఎస్ స్టూడెంట్ వింగ్ (బిఆర్ఎస్వి) లీడర్ యశ్వంత్ బుధవారం తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు యశ్వంత్ కెసిఆర్ తో బిఆర్ఎస్వి భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించడం జరిగిందని యశ్వంత్ తెలియచేసారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ వి లీడర్స్, ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

# దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## –పెన్షన్లు పెంచాలని డిప్యూటీ తహసీల్దార్ కు వినతిపత్రం

నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): దివ్యాంగులకు చేయూత పథకంలో ఇచ్చే పెన్షన్ల పెంపుతో పాటు దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ దివ్యాంగుల సంఘం నియోజకవర్గం ప్రతినిధులు బుధవారం పాలకుర్తి డిప్యూటీ తహసీల్దార్ రాగిడి వేణు కు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకుడు దిండిగాల వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన అభయహస్తం హామీల్లో దివ్యాంగులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు. అభయహస్తం దరఖాస్తులు ప్రభుత్వం స్వీకరించి ఆరు నెలలు గడిచినా పెన్షన్ల పెంపు ఊసే ఎత్తకపోవడం బాధకరమన్నారు. పక్కరాష్ట్రం ఏపీలో ఇటీవల అధికారంలోకి వచ్చిన చంద్రబాబు దివ్యాంగులకు పెన్షన్ల పెంపుపై మొదటి సంతకంతో అమలు చేస్తుంటే, మన రాష్ట్రంలో సైతం హామీని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పథకాలలో దివ్యాంగుల వాటా అమలు చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పోటీ పదవుల్లో 5 శాతం



రిజర్వేషన్లు వర్తింపచేయాలని కోరారు. మా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని డీటీని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ నాయకులు నర్రా సోమన్న, శివరాత్రి వెంకటేష్, శివరాత్రి స్వర్ణ, వనం సోమేశ్వర్, గాదరి శోభ, జిలుకర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిష్య భీష్మ అవార్డు గ్రహీతకి సన్మానం

## –ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సెన్స్ అవార్డు గ్రహీత



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ చండీ పరమేశ్వరి పీఠాధిపతి డాక్టర్ అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతికి న్యూఢిల్లీలో జరిగిన ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ కాన్వకేషన్ జ్యోతిష్యంలో కొన్ని సంవత్సరాలుగా చేసిన కృషికి గాను ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సెన్స్ అవార్డు తో పాటుగా జ్యోతిష్య భీష్మ బిరుదు పొందిన సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ చండీ పరమేశ్వరి పీఠం కేంద్రం ఆఫీసులో పాలకుర్తికి చెందిన భక్తజన బంధువులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి రత్నాకర్, రమేష్, చిలుకమారి సోమేశ్వర్, వరప్రసాద్, భాస్కర్, మూర్తి, (కూరగాయల) కుమార్, (బేకరీ) కుమార్, ముత్తోజు రాజు, పొన్నాల శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# కాజిపేట్ దర్గా నీ సందర్శించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

నమస్తే హైదరాబాద్ (హనుమకొండ ప్రతినిధి)వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాజీపేట దర్గాని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు తనకు ఓటు వేసి గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపుకునే క్రమంలో వరంగల్ కాజీపేట దర్గా పీఠాధిపతి శ్రీ హజరత్ కుసురోపాషా, తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ నీ కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మరియు సమస్త ముస్లిం ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న అభిమానులు కార్యకర్తలు హాజరైనారు. వరంగల్ ముస్లిం ఓటర్ల తరపున శ్రీ హజరత్ కుసురోపాషా మల్లన్నకు స్వాగతం పలికినారు, మరియు మల్లన్న గారిని పవిత్ర దర్గా లోనికిస్వాగతించి ప్రత్యేక పూజలు చేయించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు శ్రీ భక్తి ఆర్ బాబా జాన సీన్ పీఠాధిపతి ,జక్కుల రవీందర్ కార్పొరేటర్,ఎండి అబూబకర్‌మీర్జా అజీజ్ బేగ్ అయుబ్ డిస్టిక్ మైనారిటీ ప్రెసిడెంట్ వరంగల్)



ముదస్సిర్ (అడ్వకేట్) తన్వీర్ సింగారపు రవి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందించాలి

నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము సర్వసభ సమావేశము బుధవారం నిర్వహించారు. అవిశ్వాసం అనంతరం నూతన చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన మొదటి సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో యాసంగి సీజన్లో రైతులకు అందించాల్సిన సేవలపై సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథులుగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పాల్గొని మాట్లాడుతూ రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు,రసాయనిక ఎరువులు, నూతన సేంద్రియ విధానాన్ని అందుబాటులో ఉంచుతూ గత ప్రభుత్వ హయాంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో ఋణ సౌకర్యాలు కల్పిస్తూ గత పాలకవర్గం తీరుగా కాకుండా భిన్నంగా సేవలు అందించాలని సూచించారు.రైతు రుణమాఫీ పై కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఇటీవల మంత్రివర్గ ఆమోదం పొంది ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని తెలిపారు.అదే కాకుండా రైతుబంధు దగా నుండి బడా భూస్వాముల నుండి డబ్బులు దుర్వినియోగం



కాకుండా రైతు భరోసాను 5 ఎకరాలకే పరిమితం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. అడ్డగూడూరు రైతు సహకార సంఘంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులపై,చేయాల్సిన పనులపై సుధీర్ఘంగా చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అనునిత్యం అండగా ఉంటుందని రైతులు రాజులు చేయడమే ధ్యేయంగా పంటలకు మద్దతు ధర పెంచడం జరిగిందని, సన్నవరి సేద్యం చేసిన వారికి 500 రూపాయలు బోనస్ గా ప్రకటించడం జరిగిందని తెలిపారు. నేటి వరకు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన లావాదేవీలు,వ్యాపార వివరాలు,అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి దర్శనాల అంజయ్య వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య,డైరెక్టర్లు బైరెడ్డి అశోక్ రెడ్డి,వేముల బిక్షం గౌడ్,కడారి శ్రీశైలం, జోష్పనమ్మ,పండుగ నర్సయ్య,మానుపాటి బిక్షం,సంగు సురేందర్ రెడ్డి,బ్యాంకు సీఈఓ వెంకటేశ్వర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : మంత్రి జూపల్లి కృష్ణారావు




నమస్తే హైదరాబాద్, (శేర్లింగంపల్లి న్యూస్ ): మాదకద్రవ్యాలకు బానిసైతే ఉజ్వల భవిష్యత్ అంధకారమవుతుందని, యువత వ్యసనాలు వీడి లక్ష్యం వైపు అడుగులు వేసి ఉన్నత స్థాయికి చేరుకుని భావితరాలకు స్ఫూర్తినివ్వాలని ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి క్రిష్ణారావు అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మాదాపూర్లోని శిల్పకళా వేధికలో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ నియంత్రణ, అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమంలో ఆయన మంత్రి సీతక్కతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ, అక్రమ రవాణాలను అరికట్టేందుకు కఠిన చర్యలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎంతో డ్రగ్ పెడ్లర్లతో పాటు వినియోగిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని కేసులు పెట్టినట్లు తెలిపారు. మాదకద్రవ్యాలకు బానిసైతే భవిష్యత్ అంధకారమవుతుందన్నారు. యువత ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేస్తూ, లక్ష్యాలను చేరుకుని, భావి తరలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. మత్తు పదార్థాల అమ్మకాలకు పాల్పడిన, వినియోగించిన కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం డ్రగ్స్ నియంత్రణపై విచ్చేసిన అతిథులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ నివారణకై నార్కోటిక్ బ్యూరో రూపొందించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మిథాలీరాజ్, సుమన్, తేజ సజ్జా, నార్కోటిక్ బ్యూరో, పోలీసు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# శిల్పారామాన్ని సందర్శించిన విదేశీ మీడియా ప్రతినిధులు




నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తున్న పర్యాటక, పారిశ్రామికి, విద్యా కేంద్రాలను సందర్శించేందుకు విచ్చేసిన విదేశీ మీడియా ప్రతినిధులు బుధవారం మాదాపూర్ లోని శిల్పారామాన్ని సందర్శించారు. ఈస్ట్ ఆసియా, యూరేషియా, మిడిల్ ఈస్ట్ ప్రాంతంలోని జూర్జియా, ఆర్మేనియా, ఇరాన్, బెలారస్, తుర్క్మెనిస్తాన్, కిర్గిజ్ రిపబ్లిక్, తజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, మంగోలియా, కజకిస్తాన్ దేశాలకు చెందిన ప్రముఖ మీడియాలకు చెందిన 21 మంది ప్రతినిధులు శిల్పారామాన్ని సందర్శించారు. శిత్సారామంలోని పల్లె వాతావరణం, చేనేత హస్తకళా రూపాలకి మంత్ర ముగ్ధులయ్యారు. అనంతరం కళాకారులు రితిక, తనిష్కలు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలను తిలకించి, కళాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన విదేశీ డిప్లొమసి డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా చక్రవర్తి ఛత్రపతి సాహు మహారాజ్ గారి 150 వ జయంతి వేడుకలు



మేడ్చల్ జిల్లా, మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): బహుజన సమాజ్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ గారి 150, వ జయంతి బహుజన సమాజ్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది.

సమాజంలో అట్టడుగు వర్గాల అభివృద్ధి అవకాశాల కోసం రిజర్వేషన్లు కల్పించి సామాజిక న్యాయానికి పునాదులు వేసిన మొట్టమొదటి భారతదేశపు చక్రవర్తి రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్, గారి జయంతి మేడిపల్లి జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర ఈసీ మెంబర్ భానోత్ రవీందర్ నాయక్,జిల్లా ఇంఛార్జి గౌడ సుదర్శన్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈ దేశంలో అట్టడుగు వర్గాల బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ స్వాతంత్రపు హక్కులు కల్పించిన మొట్టమొదటి భారతదేశపు తాత్వికుడు సాహు మహారాజ్ ,అని అన్నారు.మహర్షి చత్రపతి సాహు మహారాజ్, రిజర్వేషన్లు పెట్టి అందరికీ సమానంగా అవకాశాలు కల్పించి ఆ రోజుల్లోనే సమానత్వం చాటారని తెలిపారు.1894లో పట్టాభిషేకం చేసినప్పటి నుంచి 1922లో మరణించే వరకు తన రాజ్యంలో అట్టడుగు వర్గాల ప్రజల కోసం పనిచేశాడన్నారుఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇటికాల అంబేద్కర్,ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి మల్లేష్, ప్పల్ అసెంబ్లీ అధ్యక్షులు ముత్యాల శివకృష్ణ,మేడ్చల్ అసెంబ్లీ అధ్యక్షులు చీర్యాల జంగయ్య,మల్కాజిగిరి అసెంబ్లీ అధ్యక్షులు వేర్పుల గౌతమ్ రాజ్,ఉప్పల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మీంద్రాల నర్సింగ్ రావు,
జవహర్ నగర్ కార్పొరేషన్ అధ్యక్షులు బిర్రు యాకస్వామి,
దమ్మాయిగూడ సీనియర్ నాయకులు హనుమంతరావు,
సీనియర్ నాయకులు సుక్క దయానంద్,నాచారం సీనియర్ మహిళా నాయకురాలు హాసియ బేగం,
పిర్జాదిగుడ కార్పొరేషన్ నాయకులు అభిలాష్, హెచ్ బి.కాలనీ యువ నాయకులు ముస్త్యాల కనక బాబు,
మేడిపల్లి యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,నాచారం డివిజన్ సీనియర్ నాయకులు సురేష్,వెంకటేష్,నగేష్,నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని సాహు మహారాజ్ కి ఘనంగా నివాళులర్పించారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన బిఆర్ఎస్ కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్..

- ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు కట్టుబడి ఉంది.
- టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్.



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) : బుధవారం ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ కార్పొరేటర్ కుర్రశాలిని శ్రీకాంత్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ ప్రాధమిక సభ్యత్వాన్ని రాజీనామా చేసి ఫీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్, మాట్లాడుతూ.. కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్తు వదలండి మీ విజన్ పై ఫోకస్ చేయండి..!

- యువతతో మాదకద్రవ్యాల వ్యతిరేకతపై ప్రతిజ్ఞ.
- మేడిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి..







మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :ఇంటర్నేషనల్ డ్రగ్స్ అవేర్నెస్ డే సందర్భంగా మేడిపల్లి సిఐ, గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో దగ్గర ప్రజలకు అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించారు. సిఐ గోవిందరెడ్డి మాట్లాడుతూ..మత్తు జోలికి వెళ్ళకండి అది మిమ్మల్ని మింగేస్తుంది. ఈ అలవాటు మీ భవిష్యత్తును చిదిమేస్తుంది. మత్తును పీల్చి ఏం సాధిస్తారో ఆలోచించుకోండి. అదే లక్ష్యం పెట్టుకుని చదవండి....మీరు అనుకున్నది సాధించుకోండి. బాధ్యత గల పౌరుడిగా గుర్తింపు పొందండి. మీ తల్లిదండ్రులను సంతోష పెట్టండి. మిమ్మల్ని మీరు ఆనందంలో పెట్టుకోండి. మీరు ఒకరిని చూసి చెడు అలవాటు పడడం కాదు....మిమ్మల్ని చూసి చెడ్డ దారిలో ప్రయాణిస్తున్న వారు కూడా మారేలా జీవించాలి. సినిమాలు, వెబ్ సిరీస్ , సోషల్ మీడియాలోని చెడు దారిని పట్టించే కటెంట్ లకు ఆకర్షితులు కాకండి. అవన్ని సృష్టించినవే. వాస్తవంలో అవి జరగవు. అలా చేస్తే చట్టానికి మీరు దొరికి పోవడం ఖాయం. స్నేహితులు చాలా చెప్పుతారు. అన్నింటిని మీరు నమ్మెయొద్దు. వాటిని విశ్లేషించుకోండి. మీరు తెలివంతులా మీ స్నేహితుడు తెలివివంతుడా థింక్ చేయండి. మీరు ఇతరుల మాటలను నమ్మాల్సిన అవసరం లేదు మీకు మీరే ప్రశ్నించుకోండి మీకే జవాబు దొరుకుతుంది. అంతేగాని ఒకడు అది చేస్తున్నాడని నేను కూడా అదే చేస్తానంటే అది మీ వైఫల్యమే అవుతుంది. మత్తుకు అలవాటు పడుతున్న చాలా మంది యువత కూడా వారు ఓ థమ్ కొట్టి ఏదో సాధించామని ఫీలవుతుంటారు. అలా ఎన్ని రోజులు థమ్ థమ్ లు కొట్టి మత్తుకు బానిసైతే డిగ్రిలు వస్తాయా, ఉద్యోగాలు వస్తాయి, లేదా డబ్బులు వస్తాయా. ఏవి రావు . అలా మత్తులో ఇరుకుపోయిన వారికి చట్టపరమైన కేసులు, జైలు, ఇంకా ఆర్థిక కష్టాలు తప్పా మరేమి దక్కదు. ఎప్పుడు టెన్షన్ టెన్షన్ తో జీవించాల్సి పరిస్థితి ఉంటుంది. ఇప్పుడు జరుగుతుంది కూడా అదే. ఇలా చాలా మంది యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు ఆకర్షితులై జైలుపాలు, గంజాయి, డ్రగ్స్ సరఫరాదారులుగా పోలీసు రికార్డులోకి ఎక్కుతున్నారు. ఏం లాభం వాళ్ల తల్లిదండ్రులు , కుటుంబ సభ్యులు ప్రతి రోజు కుమిలిపోతూ బతుకుతున్నారు. మత్తు అలవాటు , వ్యసనం మీకు అనారోగ్యం తో పాటు మీకు మత్తు బాబు,, డ్రగ్ అడిక్ట్ అని ముద్ర వేస్తుంది. కాబట్టీ మీ ట్యాలెంట్, మీ టార్గెట్, మీ కుటుంబం, మీ విజన్ పై ఫోకస్ ఉండాలి అది మీకు ఓ బ్రాండ్ ను తీసుకువస్తుంది. అది ప్రతిష్ఠ, మర్యాదలను తెచ్చిపెడుతుంది. అందుకే ఈ రోజు మీరు మీరుగా ప్రమాణం చేసుకోండి మీరు సాధించాల్సిన రూట్ మ్యాప్ ను సిద్ధం చేసుకోండి. ఇతరులకు ఆదర్శంగా ఉండండి. నిలబడండి.మనందరీ నినాదం...డ్రగ్స్ ను పాతరేద్దాం..కలిసి పోరాడుదాం...గంజాయి మత్తును తరిమేద్దాం... అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై లు, కానిస్టేబుల్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మూఢశంకర్ కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్.



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని ధర్మగడ్డ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మూఢ శంకర్ ఇటీవల మరణించగా బుధవారం వారి ఇంటికి వెళ్ళి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సాయం అందజేసిన,పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. వారి వెంట మండల యూత్ అధ్యక్షుడు అనిల్ కుమార్,కామారెడ్డి గూడెం ఎంపీటీసీ మహ్మద్ జాకీర్,మండల నాయకులు రెడ్డి రాజుల రమేష్,తోటకూరి రమేష్,మాసంపల్లి మహేందర్,బట్ట యాదగిరి,శ్రీను,అంజయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్యా యాదన్న,గూగులోతు ఆంజనేయులు,నల్ల యాదగిరి,భానోత్ జగ్రాం,నల్ల వెంకటేశ్వర్లు,మూడ బీక్కు,ధరావత్ నీమ,భూక్యా సోమ్లా,ధరావత్ తండ అధ్యక్షుడు ధరావత్ రవీందర్, కునుసోత్ లక్ష్మణ్,యూత్ అధ్యక్షుడు మూఢ సోమన్న,భానోత్ లోకేష్,బానోత్ కిరణ్,సోషల్ మీడియా భూక్య రాజు,ఉప్పుల ప్రకాష్,చింత శ్రీకాంత్,ఆకుల సంతోష్,చింత ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో పనిచేసినప్పుడే టీచర్లకు గుర్తింపు లభిస్తుంది

- పూర్వ మాధ్యమిక విద్య మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు
- ఐసిడిఎస్ సిడిపిఓ.. వెంకటరమణ.



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 26:గ్రామాల్లోని అంగన్వా టీచర్లు అంకితభావంతో పనిచేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని ఐసిడిఎస్సీడీపీఓ వెంకటరమణ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని పద్మశాలి భవన్లో పూర్వ మాధ్యమిక విద్య మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపులో పాల్గొని మాట్లాడారు. అంగన్వాడి టీచర్స్ తమకు ఇచ్చిన రికార్డులను తప్పనిసరిగా పూర్తి చేయాలని కోరారు. విద్యార్థులు విద్యార్థి దశలో చదువులో రాణించుటకు మూలకారణం అంగన్వాడి టీచర్ లేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మంగమ్మ లక్ష్మీ అనురాధ ట్రైనింగ్ పొందినవారు స్వరూప ,వాణి ,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ దుర్గంపూడి వెంకటకృష్ణ (డి వి కె )కు విప్లవ జోహార్లు

- కామ్రేడ్ డివికే ఆశయాలను సాధిస్తాం
- పేర్ల నాగయ్య సిపిఐ(ఎం.ఎల్)మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 26: తుంగతుర్తి మండల కేంద్రంలో గల కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రంలో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ డివి కృష్ణ రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, వేర్పుల లక్ష్మన్న మాట్లాడుతూ కామ్రేడ్ డివి కృష్ణ తన జీవితం మొత్తం కూడా పేద ప్రజలకే అంకితం చేశాడన్నారు. భారతదేశంలో సుదీర్ఘకాలం పాటు జరిగిన విప్లవ పోరాటాలలో తన పాత్ర మరువలేనిదని అన్నారు. భారత కార్మిక ఉద్యమనిర్మాణంలో తన పాత్ర చాలా కీలకమైనది అన్నారు. కార్మిక ఉద్యమంలో, విప్లవ ఉద్యమంలో సుదీర్ఘకాలం పాటు సాగిన సైదాంతిక చర్చలో ఆయన పాత్ర అమోఘమని కొనియాడారు. విప్లవోద్యమంలో వచ్చినటువంటి అన్ని రకాల పెడదోరనులను,అతివాద,మితవాద అవకాశవాద రాజకీయాలను ఎండ కడుతూ, భారత విప్లవోద్యమానికి ఒక సైదాంతిక దిక్సూచిగా కామ్రేడ్ డీవీకే నిలిచాడని అన్నారు. 50 సంవత్సరాల సాంప్రదాయక అర్ధవలస అర్ధ భూస్వామ్య సిద్ధాంతం ఆచరణలో తప్పని నిరూపించి,భారత విప్లవానికి ఒక కొత్త పందాను అందించినటువంటి గొప్ప సిద్ధాంతకర్త అన్నారు. ఆయనను స్మరించుకోవడం అంటే విప్లవోద్యమంలో వచ్చినటువంటి అన్ని రకాల పేడ ధోరణులు ఎండ కడుతూ నిజమైన కార్మిక ప్రజా ఉద్యమాలను నిర్మించడమేనని అన్నారు. ఆయన ఆశయ సాధనలో మనమందరం ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా నాయకులు వేర్పుల పరుశురాం,ఐఎఫ్టియు నాయకులు మామిడి సుధాకర్,ముజ్జిగ హుస్సేన్,ప్రవీణ్, పిఓడబ్ల్యు నాయకులు పూలమ్మ, మానస, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు జ్యోతి ప్రార్ధన మందిరంలో ప్రత్యేక ప్రార్థన లో పాల్గొన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



ధర్మసాగర్(నమస్తే హైదరాబాద్ ): ధర్మసాగర్ మండలం కరుణాపూరం లో క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ ఎన్నికలలో భారీ మెజారిటీతో విజయం సాధించినందుకు గాను పాల్సన్ రాజు మరియు ప్రకాష్ రెడ్డి ప్రత్యేక ప్రార్ధన చేయడం జరిగింది పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారికి ఆశీర్వచనలు అందించడం జరిగింది

# రాష్ట్ర ప్రభుత్వం జాబ్ కాలమానిని ప్రకటించాలి

- విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై ఏఐవైఎఫ్ నిరంతర పోరు
- కల్లూరు ధర్మేంద్ర ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




మేడ్చల్ జిల్లా, మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) నిర్మాణం, పోరాటంతో పాలకుల యువజన వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని, రాష్ట్ర ప్రభుత్వం జాబ్ కాలమానిని ప్రకటించాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర డిమాండ్ చేశారు. ఏ ఐ వై ఎఫ్ మేడిపల్లి మండల సమితి సమావేశం బొడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ కాలనీ లోని ఇందిరానగర్ సంక్షేమ సంఘం హాల్లో నాగరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనదని అన్నారు. యువతరంలో ప్రగతిశీల, అభ్యుదయ భావాలను, దేశభక్తి, లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను, మానవత్వాన్ని పాదుకొల్పడానికి ఏ ఐ వై ఎఫ్ నిరంతరం కృషి సల్పుతున్నదని అన్నారు. దేశంకోసం ప్రాణార్పణ చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు లాంటి అమరవీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని, స్వాతంత్రోద్యమంలో యువకులను సమీకరించి వీరోచితమైన పోరాటం చేసిన ఏకైక యువజన సంఘం ఏ ఐ వై ఎఫ్ అని కొనియాడారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న తెల్లదొరలను తరిమింది, పొత్తిళ్ళలోనే ఎన్నో ఉద్యమ ఆటుపోట్లను ఎదుర్కొని యువజన హక్కుల సాధనకోసం, సామాజికాభివృద్ధికి పాటు పడుతూ యువజనోద్యమాల వేదికగా ముందుకు సాగుతున్నది %ూ౯ఖీ%. విద్య, వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం, పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, సమగ్ర యువజన విధానం కోసం, ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్ ను రూపొందించి, అమలు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని, దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని ఏ ఐ వై ఎఫ్ పోరాటాలు చేస్తుందన్నారు. సామాజిక, న్యాయం, లౌకిక వాదన పరిరక్షణ, శాస్త్రీయ సోషలిజం, తీవ్రవాదానికి వ్యతిరేకంగా శాంతి స్థాపన కోసం, మాధకద్రవ్యాల కు వ్యతిరేకంగా, అశ్లీల సాహిత్యం, అశ్లీల సినిమాల నిషేధం కోసం, దేశాన్ని చీల్చడానికి కుట్రలు చేసే విచ్చిన్నకర శక్తులకు వ్యతిరేకంగా, దేశ ఐక్యత, సమైక్యత కోసం %ూ౯ఖీ% కృషిచేస్తున్నదన్నారు. అదేవిధంగా ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్




జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నో ఆకాంక్షలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.పోటీ పరీక్షలను నిర్దిష్టమైన పద్దతిలో నిర్వహించాలని సూచించారు. యువజన రంగ సమస్యల పరిష్కారానికి తాము నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని వారు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, ఏ ఐ వై ఎఫ్ నేతలు నాగరాజు, మనిదీప్, కౌశిక్, సాత్విక్, కార్తీన్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక:

అధ్యక్షుడు – డి.మనిదీప్
కార్యదర్శి – జీ. నాగరాజు
ఉపాధ్యక్షుడు– దినేష్, ఇషాక్
సహాయ కార్యదర్శి – కౌశిక్, ఏడుకొండలు
కోశాధికారి – ఖాదర్
కౌన్సిల్ సభ్యులు – సాత్విక్, కార్తిక్, సాయి రాజ్, భాస్కర్, ఒమర్,భాను, ప్రణయ్, ఉదయ్ కుమార్, అజయ్, వాసు, దినేష్ లను ఎన్నుకోవడం జరిగింది.

# మాజీ సీఎం కేసీఆర్ ని కలుస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

ఉప్పల్ (నమస్తే హైదరాబాద్): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ ఎస్ అధినేత కేసీఆర్ గారితో కార్యకర్తలు అభిమానుల సందర్శన గత వారం రోజులుగా కొనసాగుతూనే ఉన్నది.

తమ అభిమాన నేతను చూసేందుకు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున ఎర్రవెల్లి నివాసానికి తరలి వస్తున్నారు.

వచ్చిన ప్రతి కార్యకర్తను అభిమానులను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి ప్రత్యేక సమయాన్ని కేసీఆర్ కేటాయిస్తున్నారు.

బుధవారం నాడు జనసందోహం తో ఎర్రవెల్లి పరిసర ప్రాంతాలు కోలాహలంగా మారాయి.

జై తెలంగాణ జై కేసీఆర్ నినాదాలు మారు మోగాయి

కేసీఆర్ నివాసం అభిమానుల తాకిడి తో కిక్కిరిసి పోయింది..

కార్యకర్తలతో పాటు పలు నియోజక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యే లు, మాజీ మంత్రులు, ఎంపీలు, ఎంఎల్సీలు, మాజీ చైర్మన్లు తదితర ముఖ్యనేతలు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధినేత తో నిత్యం సమావేశమౌతున్నారు.

ఈ సందర్భంగా బుధవారం పలు నియోజక వర్గాలనుండి వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు నాయకులతో వారి అభ్యర్ధన మేరకు పార్టీ అధినేత కేసీఆర్ గారు ఫోటోలు దిగారు.

తనను కలిసేందుకు వచ్చిన కార్యకర్తలు నాయకులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి



యోగక్షేమాలను తెలుసుకుంటూ వారి నడుమ మధ్యాహ్నం నుంచి సాయంత్రం దాకా దాదాపు ఐదు గంటలపాటు ఓపిక తో అధినేత సమయం కేటాయించారు.

ఈ నేపథ్యంలో బుధవారం నాడు కూడా అధినేత కేసీఆర్ తో పార్టీ కి చెందిన పలువురు ముఖ్యనేతలు సమావేశమైనారు%ౌ

%ఈ సందర్భంగా వారి కార్యకర్తలను తోడ్కొని పలు నియోజక వర్గాలనేతలు కేసీఆర్ గారికి పరిచయం చేస్తూ ఫోటోలు దిగారు. అధినేత కేసీఆర్ ను కలిసి మర్యాదపూర్వకంగా సమావేశమైన వారిలో%ౌ%సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు, బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి,జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎంఎల్సీ తాతా మధు, వనపర్తి మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ,మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, పార్టీ ముఖ్యనేతలు రాగిడి లక్ష్మారెడ్డి, సుధీర్ బాబు, కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి గౌడ్, మాజీ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రజినీ సాయిచంద్,తదితర నియోజకవర్గాల ముఖ్యనేతలు..ఆయా జిల్లాల స్థానిక నాయకులు ఉన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..